# తన సువార్తను అందరికీ అందించాలని యేసు తన అనుచరులకు చెప్పాడు

## సువార్తను సరళమైన పదాలలో ఎలా చెప్పాలో పిల్లలకు నేర్పించండి

**ప్రార్థన:** ప్రియమైనదేవా, సువార్త అంటే ఏమిటో పిల్లలు తెలుసుకోవడానికి మరియు యేసును గూర్చిన సువార్తను అందరికీ ప్రకటించడానికి దయతో సహాయం చేయి.”

క్రింద ఇవ్వబడిన వాటి నుండి ఏదైనా తగిన అభ్యాస కార్యక్రమాన్ని గానీ లేదా అన్నింటిని గానీ ఎన్నుకొండి.

యేసు మరణం జయించి తిరిగి లేచిన తర్వాత సువార్తను ఎలా ప్రకటించాడో తెలిపే కథను **లూకా 24:1–8 మరియు 36–50** లోని వాక్యం ఆధారంగా చెప్పండి, లేదా చదివి వినిపించండి. మనం ఇతరులకు సులభంగా అర్థమయ్యే విధానంలో సువార్తను సులభంగా ఎలా అందించవచ్చో ఈ కథ తెలియజేస్తుంది.



కథ చెప్పిన తర్వాత క్రింది ప్రశ్నలడగండి.

- మరణించి తిరిగి లేచిన యేసును చూచినప్పుడు శిష్యులెందుకు భయపడ్డారు? *(జవాబు : 37వ వచనము)*
- తాను నిజంగా రక్తమాంసములు గల శరీరం కలిగి ఉన్నానని యేసు ఎలా చూపెట్టాడు. *(39–43 వచనాలు)*
- యేసును గూర్చిన ప్రవచనాలను మనం బైబిల్లో ఎక్కడ చూడవచ్చు? *(44 వచనం)*
- క్రీస్తుకు ఏం జరుగుతుందని లేఖనాలు చెప్పాయి? *(46వ వచనం)*
- అన్ని దేశాలకు మనం ఏం ప్రకటించాలని యేసు చెప్పాడు? *(47వ వచనం)*
- తన శిష్యులు పై నుండి ఏం పొందుతారని యేసు వాగ్దానం చేశాడు? *(49వ వచనం)*
- యేసు పరలోకమునకు ఎక్కి పోయిన తరువాత శిష్యులు ఏమి చేశారు? *(52వ వచనము)*

సువార్తను గూర్చిన కథలోని ముఖ్య భాగాలను **నాటికగా ప్రదర్శించండి**

ఈ నాటికను తయారుచేయడానికి మీ సమయాన్ని పిల్లలతో ఉపయోగించండి. అవసరమైతే దానిని క్లుప్తంగా ప్రదర్శించవచ్చు.

**పెద్ద పిల్లలు లేదా పెద్దవారు** క్రింది పాత్రలు ధరించాలి.

- **కథకుడు :** కథను సంక్షిప్తంగా చెప్పి ఎప్పుడు ఏం మాట్లాడాలో పిల్లలకు జ్ఞాపకం చేయాలి.
- **యేసు :** ఒక కుర్చీ మరియు బల్లవేసి, బల్లమీద ఏదైనా తినడానికి సిద్ధంగా ఉంచాలి.

**చిన్న పిల్లలు** శిష్యుల పాత్రలు ధరించాలి.

## నాటిక – మొదటి భాగం, లూకా 24:36-43

**కథకుడు:** కథలో మొదటిభాగం చెప్పాలి (36-43 వచనాలు) తర్వాత "శిష్యులేమంటున్నారో వినండి" అనాలి.

**శిష్యులు :** యేసు జీవించి ఉండడం సాధ్యమా? "ఆయన మరణం నుండి తిరిగి లేచాడా?" "ఆయనను చూశానని పేతురు చెప్తున్నాడు" "ఎమ్మాయి నుండి వచ్చిన ఇద్దరు శిష్యులు కూడా ఆయనను చూశామని చెప్తున్నారు." "నేనీ విషయం నమ్మలేక పోతున్నాను" ఇలా రకరకాలుగా ఒక్కొక్కరు ఒక్కో మాట మాట్లాడాలి.

**యేసు :** మీకు సమాధానము కలుగును గాక!

**శిష్యులు :** భయపడినట్టుగా అరుస్తారు. "అమ్మో దయ్యం" "నాకు భయమేస్తుంది" అని తలా ఒక మాట అంటారు.

**యేసు :** నేను దయ్యాన్ని కాదు. నన్ను ముట్టుకొండి నావైపొకసారి చూడండి. తినడానికి నాకేదైనా ఇవ్వండి "దయ్యమైతే ఏమీ తినలేదు. ఎందుకంటే దానికి శరీరముండదు. కాని నాకైతే శరీర ముంది నేను తినగలను"

**శిష్యులు :** యేసుకు తినడానికేదైనా ఇవ్వండి. అని చెప్పి...కొన్ని క్షణాలాగి "చూడండి ఆయన చేప తింటున్నాడు. కాబట్టి ఆయన దయ్యం కాదు.

## నాటిక – రెండవ భాగం, లూకా 24:44-53

**కథకుడు :** కథలోని రెండవ భాగం 44-53 వచనాల నుండి చెప్పి "యేసు ఏమంటున్నాడో వినండి" అనాలి.

**యేసు :** మీరెందుకు ఆశ్చర్యపడుతున్నారు? నాకీ విధంగా జరుగుతుందని దేవుని వాక్యం మీకు ముందుగానే చెప్పింది కదా, నేను శ్రమనొంది, మరణించి తిరిగి లేవాలి కదా.

**శిష్యులు :** ఎంత అద్భుతమైన విషయం! మనం అసలు గ్రహించలేదు.

**యేసు :** ఇప్పుడు మీరు, నా నామంలో పాపక్షమాపణ మరియు నిత్యజీవం గూర్చి అన్ని దేశాలలోని ప్రజలకు ప్రకటించాలి. పశ్చాత్తాపపడమని హెచ్చరించాలి. అయితే నా తండ్రి తన ఆత్మను పంపించేంత వరకు ఆగండి. అప్పుడు మీరాయన శక్తితో సాక్ష్యమివ్వ గలుగుతారు. రండి వెళ్దాం".

**అందరు :** అందరు కలిసి కొన్ని క్షణాలు కలిసి నడవాలి.

**యేసు :** చేతులెత్తి శిష్యులను ఆశీర్వదించి, ఆ తర్వాత పరలోకంలోకి ఆరోహణం కావాలి. (టేబుల్ లేదా కుర్చీ మీదికి ఎక్కాలి)

**శిష్యులు :** నేలమీద మోకాళ్ళూని ఏదైనా స్తుతి కీర్తన నుండి ఒక వచనం పాడి, లేచి "యేసే ప్రభువు– మేము మా పూర్ణ హృదయంతో ఆయనను ఆరాధించి, సేవిస్తాం అందరికీ ఆయనను గూర్చి చెప్తాం!" అనాలి.


**కథకుడు :** నాటిక ప్రదర్శించడంలో సహాయపడిన వారందరికి కృతజ్ఞతలు తెలపాలి. దానిని చూసినందుకు పెద్దలకు కృతజ్ఞత తెలపాలి.

ఆరాధన నడిపించే నాయకున్ని సంప్రదించి పిల్లల కొరకు క్రింది ఏర్పాట్లు చేయాలి :

- ఆరాధన సమయంలో పెద్దల కొరకు నాటికను ప్రదర్శించడానికి.
- పాఠం ప్రారంభంలో ఇవ్వబడిన ప్రశ్నలను పెద్దల నడగడానికి.
- కవితలు చదివి, పటాలను ప్రదర్శించి, ఇంకేవైనా అంశాలు తయారు చేసుకొన్నట్టయితే వాటిని కూడా ప్రదర్శించడానికి సమయమివ్వాలి.

మనం కొన్ని చిన్న చిన్న పదాలతో సువార్తను ఎప్పుడు చెప్పవచ్చో వివరించే ఉదాహరణ లివ్వమని పిల్లలనడగండి. (ప్రయాణంలో–అంటే రైలులో లేదా బస్సులో వెళ్తున్నప్పుడు, స్నేహితులను దర్శించినప్పుడు మొదలైన సందర్భాలలో)

ఒక సిలువ పటాన్ని గీసి, దానిని చూస్తూ గీయమని పిల్లలకు చెప్పండి.



- పెద్ద పిల్లలు చిన్న పిల్లలకు సహాయపడేలా చూడండి.
- ఆ పటాలను ఆరాధన సమయంలో పెద్దలకు చూపించి, యేసు ఎంతగా శ్రమపడి మరణించాడో అది సూచిస్తుందని వివరించాలి.
- వారు సువార్తను మూడు భాగాలలో చెప్పాలి:

1. యేసు మన పాపాలకొరకు శిక్షించబడి మరణించాడు.
2. ఆయన మరణం నుండి తిరిగి లేచాడు మరియు నిరంతరం జీవిస్తాడు.
3. దేవుడు మన పాపాలను క్షమిస్తాడు. మరియు మనకు నూతన జీవాన్ని ఇస్తాడు.

**లూకా 24:46-49**లోని సువార్తను కంఠస్థం చేయండి. చిన్నపిల్లలు 46వ వచనం ఒక్కటే నేర్చుకొంటే సరిపోతుంది.

**కవిత :** కీర్తన 13:3, 4, మరియు 5 వచనాలను ఒక్కొక్కరు ఒక వచనం చొప్పున ముగ్గురు పిల్లలు కంఠతా చెప్పాలి.

**ప్రార్థన :** ప్రియమైన యేసు ప్రభువా, దేవుని వాక్యం ముందుగానే చెప్పినట్టుగా నీవు మా కొరకు శ్రమనొంది మరణించావు. మూడవ దినాన మరణం నుండి తిరిగి లేచావు. మేం మా పాపాలను బట్టి పశ్చాత్తాపపడి, నీ నామంలో పాపక్షమాపణ పొందే వీలు కల్పించావు. మేము నీ శక్తి ద్వారా ఇతరులకు సువార్తనందించగలుగునట్లు నీ ఆత్మను మా కొరకు పంపించు మమ్మల్ని గొప్ప సంతోషంతోనింపు."

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net